June 14, 2022; Eenadu; Hyderabad

# ఐఐటీఎం ఆచార్యునికి ప్రతిష్ఠాత్మక పురస్కారం

సౌదీ అరేబియా ఇచ్చే ప్రతిష్ఠాత్మక 'ప్రిన్స్ సుల్తాన్ బిన్ అబ్దుల్ అజీజ్ ఇంటర్నేషనల్ ప్రైజ్‌కు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, మద్రాస్ (ఐఐటీఎం) ఆచార్యుడు టి.ప్రదీప్ ఎంపికయ్యారు. నీటికి సంబంధించిన ఆవిష్కరణల్లో పురోగతి సాధించిన వా

Published : 14 Jun 2022 04:07 IST




వడపళని, న్యూస్‌టుడే: సౌదీ అరేబియా ఇచ్చే ప్రతిష్ఠాత్మక 'ప్రిన్స్ సుల్తాన్ బిన్ అబ్దుల్ అజీజ్ ఇంటర్నేషనల్ ప్రైజ్‌కు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, మద్రాస్ (ఐఐటీఎం) ఆచార్యుడు టి.ప్రదీప్ ఎంపికయ్యారు. నీటికి సంబంధించిన ఆవిష్కరణల్లో పురోగతి సాధించిన వారికి 'క్రియేటివిటీ ప్రైజ్' కింద 'ఇంటర్నేషనల్ సైంటిఫిక్ అవార్డు' అందజేస్తారని ఐఐటీ వర్గాలు సోమవారం ఓ ప్రకటనలో తెలిపాయి. బహుమతిగా 2,66,000 యూఎస్ డాలర్లు (రూ. రెండు కోట్ల మేరకు) అందుతుందని పేర్కొన్నాయి. 'వాటర్ పాజిటివ్' అనే అంశం మీద పర్యావరణ అనుకూల పరిశోధనను ఆచార్య ప్రదీప్ చేశారు. గతంలో ఈయన పరిశోధనలకు కేంద్రం నుంచి పద్మశ్రీ, నిక్కీ ఏషియా నుంచి ప్రత్యేక బహుమతి అందుకున్నారు. న్యూయార్క్‌లో ఈ ఏడాది సెప్టెంబరు 12న జరిగే కార్యక్రమంలో పురస్కారాన్ని ప్రదానం చేయనున్నారు. అధునాతన పరికరాలతో నీటిని శుద్ధి చేయడమనేది సాహసంతో కూడినదని ప్రదీప్ పేర్కొన్నారు. నీటి శుద్ధీకరణ, సేకరణ, రీసైక్లింగ్ ప్రాజెక్టులను ముందు చేపట్టనున్నట్లు వెల్లడించారు.

https://www.eenadu.net/telugu-news/india/general/0702/122115758

The newspaper clipping:



విన్ ఫ్యూచర్ ప్రైజ్ అందుకున్న ప్రదీప్

## ఐఐటీఎం ఆచార్యుడికి ప్రత్యేక పురస్కారం

**వడపళని:** ఐఐటీఎం ఆచార్యుడు టి.ప్రదీప్ ప్రతిష్ఠాత్మక 'విన్ ఫ్యూచర్ ప్రైజ్'ను సాధించారు. 71 దేశాల నుంచి వెయ్యి నామినేషన్లు అందగా, పురస్కారానికి ఎంపికైన వారిలో ప్రదీప్ ఒకరు. భూగర్భ జలాల నుంచి 'లోకాస్ట్ ఫిల్ట్రేషన్ సిస్టం' ద్వారా ఆర్సెనిక్, భారీ లోహాలు తొలగించడంపై చేసిన పరిశోధనకు ఆయనకు ఈ గౌరవం దక్కిందని బుధవారం ఐఐటీ ఒక ప్రకటనలో పేర్కొంది. వియత్నాంలో 20న జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన బహుమతి అందుకున్నారు. ఇప్పటికే ఆయన సేవలకు గుర్తుగా పద్మశ్రీ, నిక్కీ ఏషియా పురస్కారం, ప్రిన్స్ సుల్తాన్ బిన్ అబ్దులాజిజ్ ఇంటర్నేషనల్ పురస్కారాలు అందుకున్నారు. పరిశోధనకు సహకరించిన ప్రతి ఒక్కరూ ఇందులో భాగస్వాములన్నారు.